# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక



**Visit TFAS Home Page http://www.tfas.net January – February 2008**

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o, Satya Nemana**
**32 Orchard Avenue West**
**Holmdel, NJ 07733**

PRSRT STD
US Postage PAID
Permit# 1766
New Brunswick
NJ 08901

[redacted]

**Return Service Requested**

# Booming Investments!!

# HYDERABAD PROPERTIES!

**PLOTS, FLATS, Independent Houses, LANDS**

**Commercial & Office Complexes**

**Lakshmi Realtors,** promoted by **NRIs from USA,** has been in the business since 1995 and made **excellent profits** for the investors. Our speciality and expertise is in **Hyderabad properties**

## *Hyderabad: The Most happening metropolis in India*

1. Major MNC's: WIPRO, Infosys, GE, Dell, Satyam etc., are already set and planning very big expansions, creating hundreds of thousands of new jobs.
2. Here comes the Fab City & many others in IT, BPO, Education and Research.
3. The Wall Street Journal (The most prestegious business news daily in the world) identified *Hyderabad as the city to grow.*
4. Home for ISB, IIIT, JNIDB, Dr. Reddy Labs,Bio-Technology Park etc.

## *Invest in Hyderabad and get Profited !!!*

*Plots near new international Airport in Shamshabad at very reasonable cost. Please browse **www. lakshmirealtors.com** and click on the "plots near Shamshabad" for full information

***Maintanance of Properties in Hyderabad:** We do rent out, collect the rents and deposit in to your Bank Accounts for a small fee. **We protect your properties!**

***Correspond:***
**buy_sell@lakshmirealtors.com**


Lakshmi Realtors

*India:* 8-3-945/A/12 Nagarjuna Nagar, Ameerpet, Hyderabad - 73, A.P., India
Tel: 1-248-432-1850 (VOIP)
or 011-91-40-66615573 /72

*USA:* 32969 Hamilton CT # G 100, Farmington Hills, MI - 48334.
Tel: 1-248-324-0656.
or 011-91-40-66615573 /72

Our website: www.lakshmirealtors.com

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**

(A tax exempt and not for profit corporation)

8 Norton Road, East Brunswick, NJ 08816

# తెలుగు జ్యోతి

సంపుటి : 25 సంచిక : 1

జనవరి - ఫిబ్రవరి 2008



**Board of Trustees 2006 & 2007**

**President**
*Ramakrishna Eleswarapu*
8 Norton Road
East Brunswick, NJ 08816
(732) 390-5776
president@tfas.net

**Vice-President**
*Dr. Sunita Kanumury*
10 Bluebird Court
Randolph, NJ 07869
(973) 366-0509
vicepresident@tfas.net

**Secretary**
*V. Kumar Utukuri*
25 West Longview Road
Rockaway, NJ 07866
(973) 625-2190
secretary@tfas.net

**Treasurer**
*Rohinikumar Vemula*
1 Gina Court
East Hanover, NJ 07936
(973) 884-1633
treasurer@tfas.net

**Annual Events**
*Mr. Sudhakar Rayapudi*
(973) 208-8957
srayapudi@gmail.com

**Youth Services**
*Premanand Nandiwada*
(732) 683-0827
neelun@yahoo.com

**Membership Services**
*Satya Nemana*
(732) 264-5756
membership@tfas.net

**IT Services**
*Anantha Sudhaker Uppala*
(732) 906-9460
info@tfas.net

**Community Affairs & Special Projects**
*Pathanjali Kadiyala*
(609) 919-0680
projects@tfas.net

**Advisor**
*Mr. Dama Venkaiah*
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com

**Founder Editor:**
Late Kidambi Raghunath



**Editor:** **Murty P. Bhavaraju**, bhavaraju@optonline.net, Ph: (908) 252-9434

Mail articles to: Murty Bhavaraju, 231 Marcia Way, Bridgewater, NJ 08807.
**Associate Editors:** Anantha Sudhaker Uppala - Production Support; Radha Kasinadhuni - Essays & Community News; Syamala Dasika - Stories; Dr. Vaidehi Sasidhar – Poems.
**Editorial Committee:** Ramakrishna Eleswarapu, V. Kumar Utukuri


## మా మాట

2008 వచ్చి నెల దాటి పోయింది. తెలుగు జ్యోతి సంపాదక వర్గం తరఫున మీకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. తెలుగు కళా సమితి 25వ సంవత్సరంలో అడుగు పెట్టింది. 2008వ సంవత్సరం జనవరి తె.క.స. సంక్రాంతి - పిల్లల కార్యక్రమంతో ప్రారంభం అయింది. చిన్న పిల్లలు, పెద్ద పిల్లలు పాటలు పాడారు, నాట్యాలు చేశారు. ముగ్గులు, బొమ్మల కొలువు, పద్యాల - గేయాల పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈపిల్లలు కొద్ది సంవత్సరాలలో తెలుగు కళా సమితి నడపడానికి తయారవుతున్నారు! ఈతెలుగు జ్యోతి కవరు మీద కొన్ని ఫొటోలు చూడండి. ఇవే tfas.net లో చూస్తే ఇంకా బాగుంటాయి.

వేణు ఓరుగంటి, తెలుగు జ్యోతి సంపాదక వర్గము తెలుగు కళా సమితి 25వ సంవత్సరం ప్రత్యేక సంచిక ప్రచురించే ప్రయత్నంలో ఉన్నాం. మన ప్రత్యేక సంచిక వివరాలు -- theme, రచనల పోటీలు, బహుమతులు, పేజీ పరిమితులు - నవంబరు - డిసెంబరు తెలుగు జ్యోతి 21వపేజీలో చూడండి. అప్పాజ్యోస్యుల సత్యనారాయణగారి సహాయంతో కొన్ని రచనలు ఇండియా నుంచి వస్తున్నాయి.

## విషయ సూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| From the President | 5 |
| TFAS Trustee Election Results | 5 |
| లక్ష్మినారాయణ తంగిరాల | 7 |
| తెలుగుదనం - ఓరుగంటి కృష్ణ | 7 |
| ఈశ్వరా - కేతవరపు శంకర్ సిద్ధార్థ్ | 7 |
| మెఋపులు -- వేమూరి వేంకట రామనాధం | 9 |
| గీత - యేలూరిపాటి ఆంజనేయశర్మ | 15 |
| దయ్యానుభూతి -చింతపల్లి గిరిజాశంకర్ | 17 |
| టంగుటూరి ప్రకాశం - వాసంతి మాఘుపు | 20 |
| క్రిస్ మస్ పార్టీ - సరోజ | 23 |
| Essay Contest – Seethala Ramakrishna | 27 |
| Sankranthi Prizes | 31 |
| Special Issue Telugu Jyothi | 31 |
| రాబిన్సన్ జెఫర్స్ కవితలు - నారాయణమూర్తి | 32 |
| జానకి - శ్యామలా దేవి దశిక | 34 |


**ముఖచిత్రం: తె.క.స. సంక్రాంతి పండుగ**

మరొక ముఖ్య విషయం: ఈ ప్రత్యేక సంచిక ప్రచురించడానికి అయ్యే ఖర్చులు మామామూలు budget కన్న ఎక్కువ. ఈవిషయంలో మీసహకారం అవసరం మాకు.

May we request the well wishers of Telugu Jyothi for support? If you can, please send your donation by a check payable to TFAS. Write 'Telugu Jyothi Special Issue' in the Memo for accounting. Thank you in advance!

-- భావరాజు మూర్తి

See page 5 for advertisement donations. The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS.


Make every moment precious.
SONA
JEWELERS
GIA GEMOLOGICAL INSTITUTE OF AMERICA
TACORI
16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www.sonajewelers.com

## From the President...

పాఠకులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. జనవరి 26 న మన సమితి జరిపిన సంక్రాంతి కార్యక్రమం లో అధికసంఖ్యలో ఉత్సాహంతో పిల్లలు పెద్దలు పాల్గొని విజయవంతంచేశారు. ఆంధ్రావనికి పదివేలమైళ్ళ దూరంలో వున్నా తెలుగు సంస్కృతీ సాంప్రదాయాల మొక్కలు చిగురు కొమ్మలతో బాగా పెరుగుతున్నాయి అనడానికి ఇది ప్రత్యక్షనిదర్శనం. తెలుగు బడులలో చదువుతోన్న పిల్లలు పద్యాలు గేయాలు చక్కటి స్పష్టమయిన ఉచ్చారణతో పాడడం ముచ్చటగా ఉంది. వ్యాఖ్యాతలు ఉప్పల అలేఖ్య, అంగర హిమబిందు కార్యక్రమమంతా పూర్తిగా తెలుగు భాషలోనే నిర్వహించి అందరి అభినందనలు పొందేరు. తెలుగు వారి సంబరాలు రుచికరమయిన విందు భోజనం లేనిదే పరిపూర్ణం కావు. "ఇంటి వంటలు" వండి సరఫరా చేసి ఆప్యాంగా వడ్డించిన అన్నపూర్ణలకు మా ధన్యవాదాలు.

వారాల తరబడి వారు సమిష్టిగా కృషిచేసి అద్భుతమయిన కార్యక్రమం మనముందుంచిన నిర్మాతలు ఉప్పల సుధాకర్, ఉటుకూరి కుమార్, వేముల రోహిణికుమార్, నేమన సత్యనారయణ, గేదెల దామోదర్ గార్లకు, పోటీలలో విజేతలకు బహుమతులు, జ్ఞాపికలు సమకూర్చిన కాశీనాధుని దంపతులు, సత్యవేణి రావు గారికి, పోటీలలో జడ్జిలకు ప్రత్యేక ధన్యవాదాలు.

మార్చి 15న త్రిమూర్తి సంగీతోత్సవాలు, ఏప్రిల్ 19న ఉగాది వేడుకలు. వివరాలు వెబ్‌సైట్ లో ప్రకటిస్తాము. అందరూ తప్పక రావలసిందిగా కోరుతున్నాను. ఉగాది తర్వాత కొత్తకార్యవర్గం బాధ్యతలను స్వీకరిస్తుంది. ఎన్నికల నిర్వాహక కమిటీ - బండారు రాజారావు, పోలేపల్లె శంకరరావు, సత్యవేణి రావు లకు నా కృతజ్ఞతలు.

సమితి శాశ్వత సభ్యుడు, శ్రేయోభిలాషి, సంగీత కళాకారుడు, తంగిరాల లక్ష్మీనారయణ హటాన్మరణం అందరికీ సంతాపం కలుగచేసింది. మనందరి తరఫునా వారి కుటుంబానికి సానుభూతులు అందచేస్తున్నాను.

**- Ramakrishna Eleswarapu**

## Elections for the Board of Trustees for the Term April 2008 - March 2010: Results of the Phase 1 Election Process

I, V. Rajarao Bandaru,_on behalf of the Nominating Committee, certify that the following candidates, duly proposed and seconded, met the requirements of the Trusteeship of TFAS and are duly elected, unopposed, as Trustees, to run the affairs of TFAS, for the period April 2008 – March 2010.

Candidate for Trusteeship:

| | |
|---|---|
| 1 | Bhargava Manju |
| 2 | Gedala Damodar |
| 3 | Kolluri Girija |
| 4 | Mallela Lakshmi |
| 5 | Nemana Satya |
| 6 | Paluri Anand |
| 7 | Seethala Ramakrishna |
| 8 | Vemula Rohinikumar |
| 9 | Yelamanchi Indira |

Alternate Candidates in order:

| | |
|---|---|
| 1 | Chilumula Shanthikumar |
| 2 | Uppala Ananta Sudhakar |

The Trustees, by the By-Laws of the Association, are the Custodians of the Association and are required to manage the safekeeping of the assets of the Association.

The Committee would like to congratulate every one of the successful candidates and extends their appreciation to the General Body for the privilege of serving the Association.

**The Phase 2 of the Election process:** The date of the meeting to complete the Phase 2 of the election process will be announced during the next few weeks. Please check the TFAS Website (www.tfas.net) for details.

Dr. V. Rajarao Bandaru (Chairperson)
Nominating Committee: Dr. Satyaveni Rao, Sankararao Polepalle, Dr. V. Rajarao Bandaru


**Annual Advertisement Rates**

Half page inside: $200 (one issue: $50)
Half page inside ad and sponsor half page for articles): $300
Full page inside: $400 (one issue: $100)
Full page inside front or back cover: $500
Full page outside back cover: $600
Sponsorship without advertisement:
Full page per year: $200; Full magazine per issue: $600

PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF
INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 25 YEARS

**DR.VIJAYA RADHAKRISHNA MD, FAAP**

Board certified Pediatrician and Professor of Pediatrics an UMDNJ
Chairperson, JFK Memorial Hospital, Edison, NJ
Actively teaching medical, PA students and Pediatric Residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, and childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offer telephone advice during office hours. We also provide prenatal counseling for expectant parents as well as advice on lactation by our certified nurses

***Dedicated & Experienced Associates well versed in several languages***

Dr. LOVELY MATHEW
Dr. SHARADA GOWDA
DR. APARNA BHAMIDIPATI
DR. MILAN KAPADIA
(Male Pediatrician)
DR. SHALINI NAGARAJAN

*Admission Privileges as Senior Pediatrician at Five Hospitals*

| | |
|---|---|
| New Brunswick: | RWJH and St. Peter's University Hospital |
| Edison: | John F. Kennedy Medical Center |
| Plainfield: | Muhlenberg regional Medical Center |
| Somerset: | Somerset Medical Center |

*We accept over 20 Health Care Insurance Plans*
*Two fully modern offices with state of the art diagnostic equipment and computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

230 Route 18 North
East Brunswick, NJ 08816
(732) 545-6005

*Monday-Saturday (Day and Evening Hours)*
*Sunday: 9 AM – 12 Noon (Piscataway office only)*
*Separate waiting rooms for sick and well care*
*Best of all, we communicate in Indian Languages*

## *Lakshminarayana Tangirala*



With great sorrow, we announce the untimely death of our Life Member Lakshminarayana Tangirala on December 5, 2007 in Visakhapatnam. He is survived by his beloved wife, Lakshmi, two sons, Srinivas and Srikanth, daughters-in-law Gauri and Tamara, and grandson Karan.

Lakshminarayana came to USA (New Jersey) in 1973. A civil engineer by profession, he had an active and successful professional life as an independent engineering consultant, and as an employee of reputed engineering firms. Despite his busy professional schedule, he also attended Rutgers University and obtained a Master's degree in Engineering.

Even while pursuing an active professional career, Lakshminarayana gained popularity as a stage artist, singer, music director, and dancer. Lakshminarayana sang light songs with a music group known as Swaralahari. He was a Life Member of Telugu Cultural Center (TCC), Telugu Fine Arts Society (TFAS), and Telugu Literary and Cultural Association (TLCA) and participated in a variety of cultural activities.

At a memorial ceremony conducted at the Hindu Temple auditorium in Bridgewater on January 13, more than 150 relatives and friends assembled to pay *Sraddhanjali* and met the family members and expressed their condolences. We thank to Yesu Das Tadepalli, Sastry Vanguri, Rajarao Bandaru, and Ramakrishna Eleswarapu for making the arrangements.

The family has desired that expressions of sympathy be made in the form of charitable contributions to the American Heart Association, rather than flowers.

## తెలుగుదనం

ముద్దపప్పుతో ముక్కల పులుసు
సుద్దముక్క తో చుక్కల ముగ్గు
గిద్దెడు నూనె తో గోంగూర పచ్చడి
ఎద్దేవా చేయకొాయి తెలుగుదనమది

పడక కుర్చీ లో పెదనాన్న గారి గురక
పురిటికొచ్చిన పెద్దక్క పలుకరింత
చిన్నత్త పెళ్ళికి చింతపడే మామ్మ
సంకెళ్ళు కావవి సంప్రదాయం మనది

పరికిణీ వోణీలలో పరువంపు పాపలు
పంచెకట్టు సన్నకట్టు మీసాల పడుచు కుర్రాళ్ళు
పసుపు పారాణి ముగ్గులతో ఇంటి గుమ్మాలు
పార్వతీ పరమేశ్వరుల్లాంటి తాతయ్యామామ్మలు

పిండివంటలూ, బట్టకట్టుడులూ
పండుగలూ బంధుత్వాలూ
సాహితీ భాషా మాండలీకాల నుడికారాలూ
వందల సంవత్సరాల సాంప్రదాయపు గుడికి వేయి
స్తంభాలు

\- ఓరుగంటి వేణుగోపాల కృష్ణ

## ఈశ్వరా ..

నువ్వు, వీచిన పిల్ల తెమ్మెరవో
నువ్వు ఎగసిన అగ్నిశిఖవో
నువ్వు పారుతున్న నదీమతల్లివో
నువ్వు పరచిన నభమువో
నువ్వు భారము మోసెడి పృథివివో
నీ లీలలు తెలుసుకొనతరమా ఈశ్వరా!

నువ్వు త్యాగివైన కల్పతరువువో
స్థాణువైన హిమామాంచల నగమువో
సుగంధభరితమైన పుష్పమువో
మహోన్నత మహనీయుడవో
అద్వైతము చాటిన జగద్గురువువో
నీ లీలలు తెలుసుకొన తరమా ఈశ్వరా!

-- కేతవరపు శంకర్ సిద్ధార్థ

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

906 Oak Tree Road
Suite E
South Plainfield, NJ 07080
**(908) 822-1181**

OPEN - Monday to Saturday
Weekends & Evenings Available

By Appointment Only
Most Insurances Accepted

Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals

# మెఱుపులు : మన అభివృద్ధిలో అదృశ్య శతఘ్ని

- వేమూరి వేంకట రామనాథం

అప్పుడప్పుడు భారతదేశంలోని ఆర్థిక - అసమానతలకు ఏ కొలదిగానో సూచన ఉండటం పాఠక మహాశయులు గమనించియే యుంటారు. అలాంటి సూచనకు కారణం దేశంలోని విచారకరమైన అంశమేమంటే, ఈ అసమానతలు తగ్గటం లేదు సరిగదా, కొంతగా దారుణం అవుతున్నాయి. ఈవిధమైన ఆర్థిక సరణి ప్రతియొక్కరి దృష్టిని చెదర్చినా చెదర్చక పోయినా, దానిలోని దీర్ఘకాల్దుష్ఫలితం ఎలాంటిదంటే, చాల మంది గమనించని దుస్సంఘటనలు తటాలున మనను అదలించగలవు. ఈ సత్యం స్పష్టం చేయటానికి ఈ వ్యాసం శీర్షిక "అదృశ్య శతఘ్ని " అని నిర్ణయించాను. కనపడని తుపాకీ ప్రేలటం వంటి అకస్మాత్ దుష్ఫలితాలకు త్రోవదీయగల ఆర్థిక వ్యవస్థతో మనం "అమాయకంగా" ముందుకు పోతున్నాం.

ఆర్థిక దృక్పథంలో అసమానతలు ఎన్నో విధములయినవి ఉండవచ్చును. వివిధప్రాంతాల అభివృద్ధిలో వ్యత్యాసాలు ఒక తరగతివి. ఇలాంటి వ్యత్యాసాలు ఏటేట బలంచెందితే క్రమంగా అంతఃప్రాంత ఆర్థిక సమానత్వం మఱింతగా క్షీణించగలదు. ప్రతియేడు కలిగే ఆర్థిక - అభివృద్ధి శాతంలో అసమానతలుండి, ఒకే స్థాయి ప్రాంతాలలో నిరంతరం అధికాభివృద్ధి కలిగి తక్కువ స్థాయి ప్రాంతాలలో నిరంతరం తక్కువ అభివృద్ధి కలిగితే వారి మధ్యగల అంతరం -వ్యత్యాసం- కాల్క్రమంగా ఇంకా దారుణం అవుతుంది. అందుమూలంగా ఆర్థిక - అసమానతలు ఎన్నో విధాల ప్రత్యక్షం కావచ్చును. జనాభా పెరుగుదల శాతం విషయం చూతాం. తక్కువ సగటు ఆదాయంగల ప్రాంతాలలో జనాభా పెరుగుదల శాతం ఎక్కువగా ఉండి, ఎక్కువ సగటు-దాయం గల ప్రాంతాలలో అది తక్కువగా ఉంటే, కాల క్రమాన వ్యక్తిగతమైన సగటు ఆదాయం మొదటి వర్గం ప్రాంతాలలో మఱింత దెబ్బతింటుంది.

ఈ అసమానతలు కేవలం వ్యక్తిగతమైన సగటు ఆదాయం ఒక్క విషయంలోనే కాదు మన కనులు చెదర్చేది. ఇతరవిధాలుగా కూడ అది దృఢంగా పాతుకుపోయి ఉండవచ్చు, ఉంటాయి కూడ. ఉదాహరణకు: స్త్రీపురుషుల ఆదాయం మట్టాలలో భేదాలు ఉండవచ్చును. ఆరోగ్య సౌకర్యాల అందుబాటులో వ్యత్యాసాలు విపరీతంగా ఉండవచ్చును. విద్యాలభ్యతలో, లభించిన విద్యాసౌకర్యాల మట్టంలో భేదాలు చెలరేగవచ్చును.

ఇన్ని విధాల కొన్ని రాష్ట్రాలు నీరసస్థితిలో ఉన్నాయి, మఱి కొన్ని - వాటితో పోల్చితే - ఉన్నత స్థితిలో ఉన్నాయి, అని భారతదేశం సాంఖ్యవివరాలు తెలియపరుస్తాయి. మెఱుగు తరగతికి ముఖ్యంగా మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ చెందుతాయి; క్రింది మెట్టులో ఉన్నవి ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, జార్ఖండ్, ఒరిస్సా, అస్సాం. మనవ్యాస సందర్భంగా మొదటివి "ఏ" వర్గమని, రెండవది "బి" వర్గమని వ్యవహరించుదాం. దేశం మొత్తం లెక్కలలో మన యిటీవలి ఆర్థికాభివృద్ధిశాతం 7 నుండి 9 వఱకు ఉన్నదని అంచనాలు వేయబడుతున్నాయి. అయితే ప్రతి ప్రాంతంలోను ఇంతగా వృద్ధి లేదు - మొత్తం లో కాని వ్యక్తి చొప్పున (per capita ) కాని "ఏ" ప్రదేశాలలో ఆర్థికాభ్యుదయం ఎక్కువగా ఉన్నది, "బి" ప్రాంతాలలో ప్రాంతాలతో పోల్చి చూస్తే. ముఖ్యంగా వ్యక్తి చొప్పున. ఎందుకనగా, "ఏ" ప్రాంతాలలో జనాభా సాలుకు 1 శాతం చొప్పున పెరుగుతున్నది, "బి" ప్రాంతాలలో సాలుకు 2.5 శతం చొప్పున పెరుగుతున్నది. అసలు జనాభా మొత్తములే "ఏ" లో కన్న "బి" లో ఎక్కువగా ఉన్నాయి. ఈ విధంగా "ఏ" ప్రాంతలలో వ్యక్తిగతమైన రాబడి "బి" ప్రాంతలలో కన్న ఎంతో ఎక్కువగా - దేశం మొత్తం సగటునుమించి - సుమారు 9 శాతం మించి ఉంటుంది; "బి" ప్రాంతాలు కొన్నింటిలో అది 2-3 శాతం అంత క్రిందుగా ఉండవచ్చును.

ఇంతే కాదు, ప్రభుత్వం లెక్కల ప్రకారం పేదవారి నిష్పత్తి (మొత్తం జనాభాలో) "బి" ప్రాంతాలలో ఎక్కువగా ఉండటమే కాక క్రమంగా సమస్యా ప్రాయంగా తయారవుతున్నట్లు తోస్తుంది. ("పేదవారు" అన్న పదానికి సాంఖ్య - అనుగుణంగా నిర్వచనం ఉన్నది.)

ఈ విపత్తు ఒక సంవత్సరానిది కాదు. ఏటేటా ఇలాంటి ఆర్థిక సమస్యలో చిక్కుకున్న "బి" ప్రాంతాలనుండి జనభా వలసగా "ఏ" ప్రాంతాలకు పోవటం తటస్థిస్తున్నది. ఒక దేశంలో ఒక ప్రాంతం నుండి మఱొక ప్రాంతానికి జనం పోవటం లో - అమెరికా వంటి దేశాలలో ఎక్కువ బాధాకరమైన సమస్యలు రేకెత్తక పోవచ్చు. కాని భారతదేశ పరిస్థితులలోని సమస్యా వాతావరణం వేఱు. ఒక ముఖ్య కారణం భాషావిభేదాలు. వీటివలన, వలస వలస వచ్చిన వారి అలవాట్ల వల్ల, వారు స్థానిక ప్రజకన్న భిన్నవర్గా వారు అని సులభంగా విదితం అవుతుంది. క్రమంగా "యాచకో యాచక శ్శత్రుః" అన్న సూక్తి విషమ స్వరూపం దాల్చుతుంది.

"బి" ప్రాంతాలలో అభివృద్ధి పథకాలు చిత్రించి, పెట్టుబడులు బాగా పెట్టి, అక్కడి ప్రజకు లభ్యమయ్యే ఉద్యోగ - అవకాశాలను,

**All Smiles**

**General, Cosmetic, & Implant Dentistry**

**Vishali Nandiwada, D.M.D**
**High Quality Personalized Care**

**Office Hours by Appointment**
24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-2622**

************************************************************

**Lakshmi Nandiwada, M.D., F.A.A.P**
**Board Certified in Pediatrics**

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-0505**

Office Hours by Appointment
Most Insurances Accepted

************************************************************

**Prem A. Nandiwada M.D., M.S.**
**Board Certified in Internal Medicine**
**Gastroenterology**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office Hours by Appointment
Most Insurances Accepted

అక్కడ సాధ్యమయ్యే ఆర్థిక లాభ పరిమాణాలను పెంపొందచేయ వచ్చు, అన్న వాదం క్రమంగా బలం కోల్పోతున్నది. కొన్ని దశాబ్దాల వెనుక ప్రభుత్వ సంస్థలను అతి - ఉత్సాహంతో నెలకొల్పి, ప్రభుత్వపు పెట్టు బడులను బాగా వృద్ధిచేస్తూ ఉండిన పరిస్థితి క్రమంగా మారజొచ్చింది. ఈ నాడు ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు సంస్థలుగా మార్చటంలో ప్రభుత్వం - కేంద్రంలోను, రాష్ట్రాల లోను ఆత్రత చూపుతున్నది. ఎన్నో ప్రభుత్వ సంస్థలలో ఎంతగానో ప్రభుత్వపు పెట్టుబడి నిష్పత్తి యింకా ఉన్నది గాని అది క్రమంగా తగ్గించ వలె నన్న దృఢ నిశ్చయం ప్రభుత్వవిధానాలలో అగ్రస్థానం ఆక్రమిస్తున్న యీ దినాలలో, విదేశీ పెట్టుబడులు కూడ ఎక్కువ కావలసిన ప్రస్తుత పరిస్థితులలో, ఫలము, లాభము తక్కువగా ఉండే ప్రదేశాలలో ప్రభుత్వం తన పెట్టుబడులతో జొరబడటం వెనుకటి యంత సులభం కాదు. పైగా పెక్కు పరిశ్రమలలో ఉత్పత్తి విధానాల కారణంగాను, వలసిన యంత్రసముదాయం లభ్యం కావలసిన కారణంగాను, బృహత్ మూలధనములు ముఖ్యమయిన హేతువు వలనను, విదేశీపూంజీపతులతోను పారిశ్రామిక విధానాలతోను సఖ్యత కావలసిన పరిస్థితుల వలనను, వెనుకటి సొంత పెట్టుబడి జోరు ఈ దినాలలో ప్రభుత్వం కల్గి యుండక పోవచ్చును.

ప్రైవేటు పెట్టుబడుల విరివితో ఆర్థిక -అభివృద్ధి ఆకర్షించుకొన వలసిన సమయమిది, అని ప్రభుత్వానికి కూడ తోస్తుంది. క్రిందటి 17 సంవత్సరాలలో "ఏ" తరగతి ప్రదేశాలకు మొత్తం పెట్టుబడులలో 2/3 దాకా లభ్యమయినాయి, "బి" ప్రాంతాలకు మొత్తంలో నాలుగవ వంతుమాత్రం లభ్యమయింది. "ఏ" లో దేశపు జనాభాలో మూడవ వంతు మాత్రం ఉంది; "బి"లోనో 60 శాతము! ఈ అసమానత్వాల ఆర్థిక ప్రభావం విపరీతంగా ఉంటుంది. ఈ వ్యాసం శీర్షిక ఒకసారి గమనించండి - తక్షణం విశదం కాక పోయినా.

"బి" ప్రాంతాలలో పెట్టుబడులలో ప్రభుత్వము పాలు కొంత విశేషంగానే ఉండవలసి వస్తుంది, తార్కికంగా; ఎందుకంటే, అవి పునాది స్థాయిలో లేనిదే మిగిత ఆర్థిక - అభివృద్ధులు కుంటుపడతాయి. ఇంతేకాదు. అక్కడ లభ్యమయ్యే లాభాలు సమస్యాపూరితం కనుక వైయుక్తిక మూలధనం ఎక్కువ విరివిగా అక్కడకు ఆకర్షింపబడదు. ఇది యీ రోజులలో ఎంత వఱకు వాంఛనీయము, ఎంతవఱకు సంభవం కాగలదు, అన్న ప్రశ్నలు తటాలున రేకెత్తుతాయి. కేంద్రం నుండి పెట్టుబడి సాయం బ్రహ్మాండంగా రాని పక్షంలో తమ స్వంత (రాష్ట్రీయ) బడ్జెటులనుండి వలసిన పెట్టుబడులు సేకరించాలి. కథ మొదటికి వస్తుంది. ఈ శక్తి - ఆర్థిక శక్తి - ఆప్రాంతాలకుంటే, వాటి ప్రస్తుత ఆర్థికస్థితి యిలా ఎందుకు ఉంటుంది?

మఱొక ముఖ్యమయిన అంశం ఉంది. వెనుకబడ్డ ప్రాంతాలలో కావలసినవి ఆర్థిక - ఉత్పత్తుల కొఱకైన పెట్టుబడులే కాదు. అంతకన్న ప్రధానంగా - నిజానికి వాటిని లభ్యం చేయగల శక్తి గల్గినవి - అక్కడి ప్రజల జీవన సరణిలో పునాది కీటును బోలిన పెట్టుబడులు సాధ్యం కావలసి యుంటుంది. ఉదాహరణకు, ఆప్రదేశాలలో నిరక్షరాస్యత తగ్గించాలి, పాఠశాలలోని చదువులు వృత్తి సమంజసంగా లభ్యం కావాలి ఎన్నో తరగతుల ప్రజకు. జనుల ఆరోగ్య పరిస్థితులు నిశ్చయంగా వృద్ధి చెందాలి; స్త్రీల పట్ల, ప్రసూతి సందర్భంలోను, పసి పిల్లల పెంపకంలోను ఈ హెచ్చరిక అతి ప్రముఖమయినది. తక్కువ ఆదాయంలో చిక్కుపడ్డ ప్రజకు నిశ్చయమైన, సరసమైన ఉద్యోగ లభ్యతా పరిస్థితులు కల్పించబడాలి. సంఘంలో స్త్రీకి గల ఇక్కట్లను ప్రత్యేకంగా తగ్గించే ఉపాయాలను ఫలవంతంగా ఆచరణలో పెట్టాలి, ఒక ప్రధాన కారణం ఆమె "తల్లి", పిల్ల పెంపకంలో ప్రధాన పాత్ర, బాధ్యత ఆమెది గదా.

ఈ పేర్కొన బడిన విధానాలు ఆర్థిక - ఉత్పత్తి సంబంధమైనవిగా తోచవు కాని, వాటికి ఆర్థిక రంగంలో, ఉత్పత్తి సందర్భంలో ఎంతో దీర్ఘ కాల ప్రాముఖ్యం ఉన్నది. అంతకన్న ముఖ్యధ్యేయం ఒకటి వాటిలో ఉంది; మానవుని మానవునిగా బ్రదికించగల్గటం.

చివరకొక చిక్కు ప్రశ్న. ఈ అంతఃప్రాంత దుష్పరిణామాలను గుర్తించకుండా, మన ప్రభుత్వాలు కనులు మూసికొని, ముందుకు పోతున్న అభివృద్ధి రథాన్ని విసురుగా నడుపుతున్నాయా, అన్న ప్రశ్నను గమనించుదాం. విశ్లేషణాత్మకంగా, ఆర్థిక పరిస్థితులను, పెట్టుబడి - రాబడి నిష్పత్తులను, ఏ ప్రదేశాలలో ఎంతెంతగా ఉద్యోగావకాశాలు, లాభదాయ - అవకాశాలు, ప్రస్తుత - అభివృద్ధి - ఆతృతలు, ఉన్నవో జాగ్రత్తగా పరిశీలిస్తే, యీ వ్యాసంలో సూచించిన అదృశ్య శతఘ్ని మనసుకు తట్టక పోదు. అయితే ఆ శతఘ్ని నేడే పేలదుగదా, కనీసం అలా అనుకొని ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు తమ "అయిరేండ్ల" పాలనలలో తక్షణ ఫలితాల వైపు మొగ్గుతున్నాయి. ఇది సహజం. రాజకీయ - అనుభవం గలవారు, రాజకీయ రంగంలో వ్యక్తిగతంగా అభివృద్ధి నందవలెనని ఉత్సాహ పడే వారు, "నేటి మురిపెం" "రేపటి ముప్పు" కన్న ముఖ్యం గా మనస్సులో ఉంచుకొనటం ఎంతో ప్రధానంగా తలపోస్తారు. ఇది గర్హింపవలసిన ప్రవర్తనగా మనం త్రోసి

# ESTHETIC DENTAL CARE

*General, Cosmetic and Implant Dentistry*

**RAJEEV K. UPADYA, DMD**

***Dedicated to Preventive and Comprehensive Restorative Treatment***
***With a Personalized Touch***

**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Featuring the Latest in Technology and Techniques***

**Srinivas S. Vasireddi M.D., FACP**
**Diplomate American Board of Gastroenterology**
*Affiliated with Robert-Wood Johnson University Hospital,*
*JFK, RBMC (Old Bridge) &Bayshore Hospital*

SPECIALIZED IN ALL
DIGESTIVE SYSTEM AND LIVER DISORDERS

Reliable Care From A Name You Can Trust
Offering State-Of-The-Art On Site Testing

*Capsule (Camera-Pill) Endoscopy*
Breath Tests for Lactose Intolerance & Bacterial Infections
*Breath Tests for Ulcer Bacteria (H.Pylori)*
*Wireless Heartburn Monitoring; Gastroscopy and Colonoscopy*

CONVENIENT HOURS DAILY
MONDAY - FRIDAY : 9 TO 6 PM
WE PARTICIPATE IN ALL PLANS
Web: WWW.mydoctor.com/vasireddi

**SERVING MIDDLESEX & MONMOUTH COUNTIES**

**Tel: 732-888-4800**
**Fax: 732-888-4779**
**668 N. Beers Street, Ste. 101**
**Holmdel, NJ 07733**
**(Ext 117 off GSP)**

**Tel: 732-205-9886**
**FAX: 732-205-9887**
**Bridgepointe, Bldg. D**
**205 bridge street**
**Metuchen, NJ 08840**
**(Exit 2A off 287)**

పుచ్చరాదు. కాని యీ "దృష్టి" లో గల శబలత్వం తొలగించటానికి పంచవర్ష ప్రణాలికల లాంటి దీర్ఘకాల యోజనాబద్ధమైన అభివృద్ధి విధానాలు, పెట్టుబడి నిర్ణయాలు దేశంలో ప్రాముఖ్యం వహించినాయి. అయితే యీ నాటి పెట్టుబడి - రాబడి అంచనాలలో తొలినాటి ఆదర్శాలు ఎంతవఱకు సజీవంగా ఉన్నాయి అన్నది ప్రశ్న. ఆర్ధికంగా ముందుకు పరువులెత్తుతున్న దేశాలకు బాగా వెనుక పడకుండా మనం కూడ అభివృద్ధి పరిసరాలలో ముందుకు పోవాలి అన్న ఆదుర్దా భారతదేశానికి, భారతప్రభుత్వానికి ఉండటం సహజమే కాక, వాంఛనీయం కూడ. అయితే యీ పెట్టుబడి రాబడి నిష్పత్తుల ఆ రాటంలో దీర్ఘకాలంలో గాని ఫలితాలు రాని పెట్టుబడుల మీద, ఫలితాలు తక్కువగా వచ్చే ప్రదేశాలలో పెట్టుబడులమీద ఉత్సాహం - నశించదుగాని - చాల వఱకు తగ్గుతుంది. అనగా ఆర్ధిక - అసమానత్వాలు తగ్గించే పెట్టుబడి విధానాలపైని శ్రద్ధ మీద సత్వరాభివృద్ధి -ఉత్సాహం అంకుశంగా పనిచేస్తుంది. నేటి ఫలితాలను చూపి తమ రాజకీయ స్థానం నిలబెట్టుకొనవలసిన అవసరం రాజకీయ పక్షాలకు గల యీనాటి పరిస్థితులలో ఈ ప్రభావం బలవంతంగానే ఉంటుంది. ఈ తీరున మన జీవన పథంలోని అదృశ్య శతఘ్ని అలా కాచియే యుంటుంది, ఏదో క్షణాన తక్షణ విస్తరణకోసం. దాని పర్యవసానాలు అనూ హ్యం గాను, సులభంగా ఎదుర్కొనే వీలు తక్కువ అయినట్లు గాను ఉంటాయి.

ఈ వ్యాసం ఆర్ధికఫలితాల మీద కేంద్రీకరించబడింది. మిగత యెన్నో అసమానత్వాలు వివిధప్రాంతాల మధ్య యున్నవిగదా, అవికూడ తగ్గించ వలసిన బాధ్యత ప్రభుత్వాలకు ఉంది, దీర్ఘకాల శ్రేయస్సు కోసం. కొన్ని ప్రాంతాలు పట్టపగ్గాలు లేనట్లు పురోభివృద్ధి చెందుతూ ఉండి, మిగతవి స్పష్టంగా వెనుకభడి యుంటే, జాతీయ సౌభాగ్యరథం ఎప్పుడో విచారకరంగా కుంటు పడుతుంది. ఈ అపాయం గ్రహించి, "ఏ" "బి" ప్రాంతాలు ఉమ్మడిగా ఆర్ధిక విధానాలను సూత్రీకరించి సాధ్యమైనంత సమానాంతరంగా ప్రగతి పథం మీద పయనిస్తే దేశానికి మేలు కలుగుతుంది. "బి" ప్రాంతాల అభివృద్ధి "ఏ" ప్రాంతాల మంచికి ఆటంకం కాకుండా శాంతి ముందుగా దేశం యొక్క పురోభివృద్ధికి దారి తీస్తుంది. ఇది అందఱు తెలిసికొనవలసిన ఆర్ధిక పాఠం. అది మనం విస్మరించినా, ఆపాఠం మనను విస్మరించదు.


**This Page is Sponsored by**
**IMMEDIATE**
**CARE PSYCHIATRIC CENTER**

**What is ICPC?**

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

**Feel the difference!**

Crisis stabilization: We have a 24-hour answering service in the event of an emergency, Referral Services. Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules. WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910
www.DrToPatient.com/DrSRao

**SERVICES**

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT
TREATMENTS/THERAPY
OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
28 Hill Road
Parsippany, NJ 07054

With Best Compliments from THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**



826 INMAN AVE
EDISON, NJ 08820
Phone: (732) 396-4860, (732) 460-1335 Fax: (732) 396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
WEBSITE: www.nmfn.com/thogaviswam

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
  Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# గీత - పాలనాదక్షత -3

- యేలూరిపాటి ఆంజనేయశర్మ

"కనుక మీరంతా మీ మీ స్థానాల్లో ఉంటూ భీష్మున్ణి రక్షించాలి". అంటున్న దుర్యోధనునికి సంతోషం కలిగిస్తూ పరాక్రమవంతుడు, కురువృద్ధుడు అయిన భీష్మపితామహుడు సింహ నాదం చేసి గట్టిగా శంఖం పూరించాడు.

ఇక్కడ ఓ చిన్న విషయం. సేనానాయకుడిగా సైన్యాన్ని సరైన వ్యూహంతో నడపవలసిన సర్వ సైన్యాధ్యక్షుడు భీష్ముడు. సైన్యానికి స్ఫూర్తినిస్తూ పోరాడవలసిన యోధానయోధుడు. సైన్యంతో రక్షింపబడవలసిన అగత్యమెందుకుండాలి? నిజానికి లేదు. దుర్యోధనుని ఆలోచనా విధానంలో ఉన్న పొరపాటు కొంత, కుతంత్రం కొంత.

పొరపాటు: భీష్మునిపై నమ్మకం ఉంచకపోవటం, ఆయన బలపరాక్రమాలను విశ్వసించకపోవటం.

కుతంత్రం: ఆయన ఇచ్ఛామరణం ఉన్నవాడు. ఆయన్ను చంపకుండా పాండవుల విజయం అసాధ్యం. ఆయన్ను 'చంపటం' అసాధ్యం. ఆయన రక్షణ అంత అవసరం. అంతవరకే ఆలోచించాడు దుర్యోధనుడు. భీష్ముడు ప్రతిజ్ఞాబద్ధుడే కాదు, ధర్మబద్ధుడు కూడ. ఆయన్ను ప్రతిజ్ఞాబద్ధతతో నిలుపుకుందామని చూశాడు దుర్యోధనుడు. ధర్మరాజు ఆయన్ను ధర్మబద్ధునిగా గుర్తించి ధర్మం పట్ల నిలిపాడు. ధర్మానికి ప్రతినిధిగా తానయ్యాడు. విజయాన్నందాడు. తరువాత కౌరవవీరుల శంఖ-భేరీ-ఢక్కా-మృదంగ గోముఖాలతో ఒక్కసారిగా దిక్కులు పిక్కటిల్లాయి.

అప్పుడు తెల్లని గుర్రాలు కట్టిన మహారథంపైనున్న కృష్ణార్జునులు తమ దివ్యశంఖాలను పూరించారు. శ్రీకృష్ణుడు పాంచజన్యాన్ని, అర్జునుడు దేవదత్తాన్ని, భీముడు పౌండ్రాన్ని, ధర్మజుడు అనంత విజయాన్ని, నకులసహదేవులు సుఘోష మణిపుష్పక శంఖాలను పూరించారు. ఇతర పాండవవీరులంతా తమతమ శంఖాలను పూరిస్తుంటే వచ్చిన ధ్వనులు కౌరవుల హృదయాలను బద్దలు చేశాయి. ధర్మజుని శంఖం పేరే అనంతవిజయం, చూశారా!

కౌరవుల శంఖారావాలకు దిక్కులు పిక్కటిల్లాయిగాని పాండవులు జడవలేదు. పాండవుల శంఖధ్వనికి దిక్కులు పిక్కటిల్లాయోలేదో కాని, కౌరవుల హృదయాలను బద్దలుచేసి తమ పని తాము కానిచ్చాయి. అప్పుడు గాండీవం ఎత్తిపట్టిన అర్జునుడు (బలాబలాల్ని అంచనా వేయదలచాడో, ఆఖరి చూపులు చూడదలిచాడో తెలియదు గాని) దుర్యోధనాదులను చూసి శ్రీకృష్ణునితో, 'అచ్యుతా! రెండుసేనలమధ్య రథాన్ని నిలుపు' అన్నాడు.

'ఈ యుద్ధంలో నాతో పోరాడటానికి వచ్చి సిద్ధంగా ఉన్నవారిని, దుర్బుద్ధియైన దుర్యోధనునికి ప్రియం చేయటంకోసం ఇక్కడ కూడుకున్నవారిని చూస్తాను' అన్నాడు.

ఇక్కడ (ధార్తరాష్ట్రస్య దుర్బుద్ధేః ప్రియంచి కీర్షవః) దుర్బుద్ధి అయిన దుర్యోధనునికి ప్రియం చేకూర్చకోరే - అన్న అర్జునుడు అప్పటికింకా దుర్యోధనునిపై కోపంతోనే ఉన్నాడు-దుర్బుద్ధేః అన్నాడు కాబట్టి. విషాదంలో పడలేదింకా. రణోన్ముఖంగానే ఉన్నాడు. శత్రువుపై స్పష్టత ఉందింకా. అయితే పగ- కార్యలక్ష్యం-వ్యక్తినాశ్రయించే ఉన్నాయి. దుర్యోధనాశ్రిత కార్య లక్ష్యమే. అంటే ఇది ప్రతిక్రియే కాని క్రియ కాదు.

అర్జునుని శ్రీకృష్ణుడు కేవలం పగ తీర్చుకొనే ప్రతిక్రియావాదిగా తయారుచేయదల్చుకోలేదు. కర్తవ్యదీక్షతో, కార్యసాఫల్యాన్ని సాధించే క్రియావాదిగా తయారుచేయదలిచాడు. కనుకనే, ఉభయసైన్యమధ్యలో భీష్మద్రోణులకెదురుగా రథం నిలిపాడు. వ్యామోహం పోగొట్టదలిచాడు. బలహీనత ఎక్కడుందో కనిపెట్టి అక్కడే రథం నిలిపాడు. 'కౌరవులందరినీ చూడు' అన్నాడు.

తండ్రులను, తాతలను, ఆచార్యులను, మేనమామలను, అన్నదమ్ములను, పుత్రులను, పౌత్రులను, స్నేహితులను, ఉభయసైన్యాల్లోని తనవారందరినీ చూశాడు అర్జునుడు. యుద్ధానికిముందే తాడోపేడో తేల్చి నిగార్చైన యుద్ధవీరునిగా అర్జునుని రంగంలోకి దించదల్చుకున్న కార్యకుశలుడు శ్రీకృష్ణుడు. ఒకవేళ, యుద్ధం మధ్యలో ఇలాటి విషాదం ఏర్పడితే ఎలా? మొదటనే పరిపూర్ణ ప్రతిజ్ఞతో దిగాలి. కార్యసాధనకి నూటికినూరుపాళ్ళు సంబద్ధత కావాలి. కార్యసాధనకి మానసిక-వాచిక-కార్మిక సంబద్ధత అవసరం. ప్రస్తుతానికి త్రికరణశుద్ధి ఉన్నా అర్జునుడు మధ్యలో బలహీనపడని మానసిక దార్ఢ్యం కలవాడు కావాలి. అందుకే ఈతతంగం. అర్జునుడు ఉభయ సైన్యాలలో ఉన్న తండ్రులను, తాతలను, అన్నదమ్ములను, స్నేహితులను ఇంకా బంధువులందర్నీ చూసి, జాలితో విషాదంగా మాట్లాడటం ప్రారంభించాడు.

పాలనారంగంలో ఏ వ్యక్తీ మరో వ్యక్తికోసం పని చేయకూడదు. మరోవ్యక్తి కారణంగా పని ఆపకూడదు. పని, పనికోసం సాగాలి. అపుడే పని పూర్తవుతుంది. అచంచలమైన లక్ష్యశుద్ధి-సంసిద్ధత అవసరం. నాయకుడు క్రిందివారిని ఆవిధంగా సిద్ధం చేసికోవాలి. మధ్యలో కాడి వదిలేసేవారిని మరింత ముందుగా సిద్ధపరచి కర్తవ్యోన్ముఖుల్ని చేయాలి.

ఇక్కడ అర్జునునికి కలిగింది విషాదమేతప్ప వైరాగ్యం కాదు.

# BALACHANDAR JAYARAMAN

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation**

**Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance**

**High Customer Satisfaction**

- Tax Planning and Preparation
- Accounting and Auditing Services
- New Business Setup
- Financial Statements: Compilations, Reviews & Audits
- Sales Tax and Payroll Tax Returns
- Financial and Compliance Services for Government Programs
- For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits

CALL ME AT 732-539-0924

# దయ్యానుభూతి

-- చింతపల్లి గిరిజాశంకర్, Temple, Texas

సీతాపతి సార్ధకనాముడు. అంటే పెళ్ళాన్ని అడవులకి పంపాడని కాదు సారంశం. మాట మీద నిలబడే వాడనీ ధృఢమైన నమ్మకాలున్నవాడనీ అంతరార్ధం. శుద్ధ శ్రోత్రీయ కుటుంబంలో పుట్టినా మూఢ విశ్వాశాల శృంఖలాల్ని, బంధాల్నీ తెంపుకుని హేతువాదం జీర్ణంచేసుకుని, మూఢనమ్మకాలు మానవ పురోగమనానికి అత్యంత నిరోధకాలని గాఢంగా నమ్మి, వాటిని ఎదిరించడానికి తాపత్రయ పడే స్వతంత్ర భారత పౌరుడు, ఆంధ్రుడు, గుంటూరు వాస్తవ్యుడు.

తన చిన్నతనంలో ఇంట్లో నిత్యమూ జపతపాలు జరుగుతున్నా వాటికతీతంగా "ఇది ఎందుకు? అది ఎందుకూ? ఎవరూ? దీనికి కారణమేమిటీ?" అని ప్రశ్నలు వేస్తూ అందర్నీ విసిగించేవాడు. అలాగని communist కుక్షింభరీకాడు. అన్నీ scientific గా ఆలోచించి, ప్రతి సమస్యని తర్కించి, హేతుబద్ధమైన పరిష్కారాలు ఆలోచించేవాడు. చిన్నప్పుడు school లో పాఠాలు అర్ధమైనంతవరకూ నేర్చుకుని, అర్ధం కానివాటిని అవగాహన చేసుకోవడానికి కష్టపడి ప్రయత్నం చేసేవాడు. అంతేగాని బళ్ళో పాఠాలు సరిగ్గా చెప్పకుండా, డబ్బులు తీసుకుని private tuitions చెప్పేవాళ్ళ దగ్గరికి వెళ్ళేవాడు కాడు.. అంబరం చుంబించకపోయినా మంచి మార్కులతోనే school ముగించాడు. చదువు వుద్యోగానికి కాదు, మనో వికాసం కోసమని నమ్మి, పొట్టకూడికి పనికిరాని సాహిత్యం, కళలు యిత్యాదివి ఆసక్తిగా నేర్చుకున్నాడు. Hindu college లో BA (LIT) పూర్తిచేసి తర్వాత MA కూడా పూర్తిచేశాడు. Technical education లేకుండా, లంచాలివ్వకుండా కాదు. పైన మన వాడనేవాడు లేకుండా, సిఫార్సు లేకుండా, జీవితంలో మనుషులు ఎంత success అవుతారో అంతే success అయ్యాడు. గుంటూరు collector office లో గుమాస్తాగా చేరి, దరిమిలా Superintendent అయ్యాడు. ఇసుమున తైలంబు, మృగతృష్ణలో నీరులాగ నిజాయితీ నిండుకున్న గవర్నమెంటు office లో ఈ సీతాపతి <u>నాటి</u> సీతాపతిలాగే మాట తప్పకుండా, నిజాయితీగా, హుందాగా ఉద్యోగం చేస్తున్నాడు.

అమ్మానాన్నలు మనవణ్ణెత్తు కోవాలని తహ తహ లాడుతుంటే, వాళ్ళ సలహా మేరకు పెళ్ళి చేసుకున్నాడు. అయితే కట్నకానుకల మీద ద్వేషం, అందం అశాశ్వతం అనే నమ్మకం. గుమాస్తా వుద్యోగం యిత్యాది disqualifications ల వల్ల పెళ్ళి సంతలో అంత బ్రహ్మాండంగా పోటీ చేయలేకపోయాడు. నమ్మకాలతోనే ఎక్కువగా చదువుకోని, అంతగా అందం లేని మేనమామ కూతురు జానకిని పెళ్ళి చేసుకున్నాడు. సంతకం పెట్టడం గూడా రానివాడిని సవాలక్ష కట్నం పలికే ఈరోజుల్లో, చూట్టానికి బాగుండి, దురలవాట్లు లేకుండా, వూళ్ళోనే వుద్యోగం చేస్తూ, చేసుకోవాలని చేసుకున్న అతన్ని ఆప్యాయంగా, ఆనందంగా ఆదరించింది_జానకి.

ఊళ్ళోనే యింకో యిల్లు తీసుకుని కాపురం పెట్టారు. పేరాశలు లేకుండా సగటు మధ్యతరగతి జీవుల్లాగా చిన్నపాటి ఒడిదుడుకుల్లో తేలుతూ మునుగుతూ సరదాగానే వున్నారు. ఏ కట్నం లేకుండా అంతగా అందం లేని ఆమెను_చేసుకున్నందుకు స్నేహితులు అభినందిస్తే అతను discussion మొదట్లోనె తుంచివేసేవాడు. తనెప్పుడూ త్యాగం చేశానని అనుకోలేదు. అతని జీవిత సిద్ధాంతం ఒక విధంగా సగట జీవన విధానంలో విప్లవవాదం. పదుగురాడు మాట పాడియైధర జెల్లు అనేసూక్తి అతనికి పరమ విరుద్ధం. అలా అని కేవలం ప్రత్యేకత కోసం ప్రాకులాడి సంఘ విరుద్ధ చర్యలు సమ్మతించడు. చిన్నప్పుడు ఒడుగు చేసుకున్నా జంధ్యాలు విసర్జించాడు. అయినా మానసిక క్రమశిక్షణ కోసం పొద్దున్నా సాయంత్రం Meditate చేస్తాడు. తిరుపతి మొక్కులు, గుళ్ళో జాతర పూజలు నమ్మడు. సాముదాయక భగవత్పూజలు, సంతర్పణ భోజనం లాగే అతన్ని కర్షించవు. దైవభక్తి అంటే తనకూ తన దైవానికి వున్న personal committment అని నమ్ముతాడు. శివరాత్రి అని వుపవాసం వుండడు గాని, ఆరోగ్యం కోసం అప్పుడప్పుడు వుపవాసం వుంటాడు.. అలాగని social outcast లాగ ప్రవర్తించడు. Friends తో సినిమాలకి cricket matches కి వెళ్తాడు. సరదాకి అప్పుడప్పుడు పేకాడతాడు. సూక్ష్మంగా చెప్పాలంటే సాదాగా కర్మయోగ సాధన చేసే సాధారణ స్థిత ప్రజ్ఞుడు, మన సీతాపతి.

జానకి అందగత్తె కాదు. చూడగానే మళ్ళీ రెండోసారి చూదామనిపించదు. సగటు భారత నారి కన్నా కొంచెం పొట్టి. చామనచాయకి రెండు చాయలు తక్కువగా వంటి రంగు. ఈదురోమని మనుషులుండ రాదని, కొంచెం పుష్టిగా వుంటుంది. పెద్ద పెద్ద కళ్ళుంటే అందర్నీ చూడాల్సి వస్తుందని చిన్న చిన్న కళ్ళు. ఎక్కువగా జుట్టుంటే పోషణ కష్టమని పొదుపుగా జుట్టు. పెదిమలు లేతగా, నీరసంగా దొండపండులా కాకుండా ధృఢంగావుంటాయి. ముక్కు బలంగా వుంటుంది. ఒక్క ముక్కలో చెప్పాలంటే, బ్రహ్మదేవుడు weekend party కి వెళ్ళి Monday morning hangover లో తయారు చేసిన

Dentistry For All Ages

Family Dentist

Member of ADA & NJDA

# Madhavi V. Kadiyala D.D.S.

General & Cosmetic Dentist

## DENTAL ILLUMINATIONS

660 Princeton Meadows Shopping Center
Plainsboro Road, Plainsboro, NJ 08536
(Next to Asian Food Market)

***Modern Facility With State Of The Art Equipment***

**Digital Radiography:** Fast & Safe X-rays With Less Radiation
**Preventative Care:** *Oral Hygiene, Sealants, Fluoride & Bad Breath (Halitosis) Treatment*
**Oral Surgery:** Surgical & Non-Surgical Extractions
**Endodontic Therapy:** *One Visit Root Canals Using Rotary Prosystem for Speed & Accuracy*
**Periodontal Therapy:** Soft Tissue Management with Prodentec Ultrasound Scalers
**Prosthetic Dentistry:** Metal Free Partials, Complete Dentures & Night Guards
**Cosmetic Dentistry:** *Teeth Whitening (In Office & Take Home Bleaching Products), Old Metal Fillings Replaced with White (Non-Mercury) Restorations, Bonding, Veneers, Porcelain Crowns & Bridges*

- Affordable Quality Dental Care For Entire Family
- Special Courtesy For Patients Without Insurance
- Gentle Care for Sensitive Patients
- Personalized Care for All Ages
- Most Insurance Plans Accepted
- Senior Citizens Discount

## New Patients Welcome

Emergency, Evening & Weekend Appointments Available

## 609-275-9688

*Picture Is Worth a Thousand Words But Your Smile is Worth Much More*

పొరపాటు బొమ్మలా వుంటుంది. కానీ కవి చెప్పినట్టు "నిండు మనంబు నవ్య నవనీత సమానము" అన్నిటినీ మించి అతనంటే అంతులేని ఆపేక్ష, ఆరాధన. సీతాపతి తనో పెద్ద త్యాగం చేశాననిగాని, తన భార్య అనాకారి అని గాని ఎన్నడూ అనుకోలేదు. తన భార్యని యింకో స్త్రీతో ఏనాడూ compare చెయ్యలేదు. ఈ నవ నాగరిక ప్రపంచంలో అసలు ఆదర్శ దాంపత్యమంటూ వున్నదంటే, వాళ్ళిద్దరు దానికి దృష్టాంతం.

ఆరోజు వరలక్ష్మీవ్రతం. ఇంకా ఆధునిక నాగరికతా తుఫానులో కొట్టుకొని పోకుండా పాతకాలపు సాంప్రదాయాలు పాటించే కొంతమంది ఆడవాళ్ళు భర్త క్షేమం కోసం పూజ చేసుకునే రోజు. సాయంత్రం జానకి తలంటి పోసుకుని పట్టుచీర కట్టుకుంది. కుంకుడు కాయంత కుంకుమ బొట్టు పెట్టింది. ముఖానికి పూసుకున్న పసుపు ఛాయలు శరీరపు నల్ల రంగుని కప్పడానికి శతవిధాల ప్రయత్నిస్తూ విఫలమవుతున్నాయి. ఉన్న నగలన్నీ పెట్టుకుని, తల్లో రకరకాల పూలు పెట్టుకుని ముగురమ్మల మూలపుటమ్మల పేరంటానికి వెళ్ళింది.

సీతాపతి స్నేహితులతో club కి వెళ్ళాడు. అక్కడ మిరపకాయ బజ్జీలు తిని కబుర్లు చెప్పుకున్నారు చాలాసేపు. అవీ ఇవీ చర్చించారు. మహాత్మాగాంధీ నుంచి వూళ్ళో మంకాళ్ళమ్మ గుడి దాకా. సినిమాలు, cricket, religion ఇంకా ఎన్నో అప్పుడే విడుదలయిన దయ్యాల సినిమా గురించి చాలా సేపు మాట్లాడారు. అటూ యిటూ తిరిగి topic దయ్యాల మీదికి వచ్చింది.

"దైవము ప్రకృతి - దయ్యము వికృతి....."

"మామయ్య చెప్పాడు ఒక దయ్యం గురించి. ఒకడ్ని పట్టుకు పీడిస్తే వాడు చివరకు నెత్తురు కక్కుకుని..."

"వివేకానందుడు చెప్పారు. దేవతలున్నారని నమ్మితే, దయ్యాలు కూడా వున్నాయని నమ్మాలని....."

"మనిషి పోయాక ప్రేత రూపంలో ఉక్కడే తిరుగుతుంటాడు అదే astral body ...."

ఇలా అందరూ అన్ని రకాల వాదనలు, ప్రతి వాదనలు చేస్తుంటే సీతాపతి ప్రకటించిన తన అభిప్రాయాల సారంశమిది.

"దేముడనేవాడు ఎక్కడో పై అంతస్తులో నాలుగు గోడలమధ్య వుండడు. మన పురాణాల్లో చెప్పినట్టు సకల జీవ రాసుల్నీ సృష్టించడానికి దేముడు తాపీ మేస్త్రీ, దర్జీ, శిల్పకారుడు కూడా. వేదాలు, Koran, Bible వీటిల్లో చెప్ప బడ్డనా దేముని సందేశం అంటే దేముడి జ్ఞానం చాలా పరిమితమన్నమాట. దేముడు ఈ అనంతకోటి విశ్వానికి చెప్పగలిగేది నాలుగు వందల పేజీలేనా? అది గాఢంగా నమ్మినవాళ్ళు మూర్ఖులు, ఆత్మవంచకులు. దేముడు పనిగట్టుకుని వచ్చి, ఋషుల గడ్డాలు పక్కకి నెట్టి వాళ్ళ చెవుల్లో వేదాలు చెప్పాడనేది మతోన్మాదం. దేముడు, దయ్యమనే భావనలని ప్రజలకి నిజాలనీ broadcast చేసి, ప్రజలు భయభ్రాంతులవుతూ వుంటే, మరి కొంతమంది స్వాముల, సన్యాసులు, priests దానిమీద వ్యాపారం చేస్తున్నారు. నిజంగా దేముడనేవాడుంటే మనం వాడికి భయపడకూడదు. ఆనంద దాయకం, ప్రేమ స్వరూపమై వుండాలి..."

ఇలాంటి చర్చలతో తర్జన భర్జనలతో చాలా పొద్దు పోయింది. అర్ధరాత్రి కావస్తోంది. ఇంక ఇళ్ళకు పోదామనుకున్నారు. గత మూడు, నాలుగ్గంటల్లో జరిగిన సంభాషణ నెమరు వేసుకుంటూ సీతాపతి ఇంటిమొహం పట్టాడు. ఇళ్ళలో current పోయింది. కొన్ని జంతువులు మీద పడి కరిచో, కాటువేసో ఒక్కసారి ప్రాణాలు తీస్తాయి. కానీ మన ప్రభుత్వం జలగల్లాగ క్రమేణా నెత్తురు పీల్చి చంపుతుంది. అందులో ఒక భాగమే ఈ powercut. వూరంతా current పోయింది. అంతా కటిక చీకటి. కాస్తో కూస్తో వున్న కృష్ణపక్షపు చంద్ర కాంతిని వాకిట్లో పెద్ద మట్టిచెట్టు "దయ్యం" లాగా ముసుగు కప్పింది. సీతాపతి యిల్లు చేరుకున్నాడు. దారి పొడుగునా తన friends తో జరిగిన చర్చలు నెమరు వేసుకున్నాడు. దేముళ్ళు, దయ్యాల యిత్యాది superstitions తలుచుకుని నవ్వుకున్నాడు. మానవుడు ఈ మూఢ నమ్మకాలతో ఎంత పిరికివాడుగా తయారవుతున్నాడో అని జాలి పడాడు. ఇలా ఆలోచించుకుంటూ, ఆ చీకట్లో వీధి తలుపు తట్టగా అంతా చీకటి, అంతా నిశ్శబ్దం. క్షణమొక యుగమన్నట్లు, కొన్ని యుగాలకి తలుపు శబ్దమయింది.

చేతిలో కొవ్వొత్తి, చెదరిన జుట్టులో వాడిపోయిన పూలు, పెద్ద ఎర్రటి కుంకుమబొట్టుతో నల్లని వంటిరంగులో కలిసిన పసుపు రంగుతో, పేరంటంలో వేసుకున్న కిళ్ళీతాలూకు ఎఱ్ఱని నోటితో, - ఆవలిస్తూ సాక్షాత్తూ కాళీకామాతలాగ వచ్చి తలుపు తీసింది జానకి. ఇందాకటి గంటల తరబడి తర్జన భర్జన మనసులో నెమరేస్తున్న సీతాపతి, పరధ్యాన్నంగా తలుపు తెరుచుకోగానే యీ దృశ్యం చూశాడు. ఒక్కసారి వులిక్కి పడ్డాడు. చెమటలు పట్టాయి. కడుపులో తిప్పింది. వేళ్ళు పట్టు తప్పిపోయాయి.

"అమ్మో! దయ్యం" అని పెద్ద కేక పెట్టి దభాల్నని కింద కూలిపోయాడు. జానకి చేతిలో క్రొవ్వొత్తి ఆరిపోయింది....

కరెంటు వచ్చింది. ఊరంతా లైట్లు వెలిగాయి.

*****************************************

# చర్రితకెక్కిన చరితార్థులు - టంగుటూరి ప్రకాశం పంతులుగారు

- వాసంతి మాఘుపు

ఎనిమిది పదులు మీద పడిన తరుణములో నున్న ఒకతని పుట్టినరోజు నాడు ఓ యువకుడు అతనికి నమస్కరించి, "ఈ సంవత్సరము మీ పుట్టినరోజున శుభాకాంక్షలు చెప్పే అవకాశము వచ్చింది. వచ్చే సంవత్సరానికి కూడా ఆ భాగ్యము కలుగాలని కోరుకుంటున్నాను" అన్నాడు అతని వయస్సును దృష్టిలో ఉంచుకుని. వెంటనే ఎనభైయ్యవ పడిలో నున్న ఆయన "ఒరే అబ్బాయీ! వయస్సు చూస్తే ఇంకా మీసము మొలిచినట్లు లేదు. నీకంత కష్టమేమి వచ్చిందిరా?" అన్నాడు. గతుక్కుమనడం ఆయువకుని వంతు అయింది. ఇంతకీ ఎనిమిది పదులు పూర్తి చేసుకిన్న వ్యక్తి ఎవరో కాదు, సాక్షాత్తూ శ్రీ టంగుటూరి ప్రకాశము పంతులుగారు. అచంచలమైన ఆత్మవిశ్వాసం, ధృఢ సంకల్పము, గంభీరవదనము, మృదువైన మనస్సు, విలువలకే విలువనిచ్చే విశాల హృదయులు ప్రకాశము పంతులుగారు. వేమూరి రామనాధంగారు "స్వాతంత్ర్యసిద్ధి" పద్యకావ్యములో చెప్పినట్లు ఆయన:

సీ. కవి నంతనే సింగ మనిపించి కుదిలించు
వాడి చూపుల నోలలాడు వాడు
ఎంత విశాలమో అంత గంభీరమౌ
ముఖమున ఠీవి సొంపొందు వాడు
పెరిగెడి వయసును పరిహసించుచు నిత్య
యౌవన ధాటితో నలరు వాడు
కలువ తెల్ల తనంపు కనుల యకల్మషో
త్తేజమ్ము చిమ్మెడు తేట వాడు
గీ. బిరుదుకే కాక జీవిత సరణి నెల్ల
'ఆంధ్రకేసరి' నిజముగ నైనవాడు
టంగుటూరి ప్రకాశము, రంగమెక్కి
తెల్ల దొరలకు వెఱ పిచ్చు దిట్ట వాడు;
గీ. తెల్ల దొరల శతఘ్నుల జల్లు ముందు
కంప మందక అంగీని చింపివేసి
ఱొమ్ము విఱుచుక నిల్చిన బొమ్మ వాడు
భయమునకె ప్రతి వచన నిర్వచన మతడు.

'ఆంధ్రకేసరి'గా మనందరికి తెలిసిన శ్రీ ప్రకాశం పంతులుగారి జీవిత విశేషములను, ఆగస్టు 23 ఆయన జయంతి సందర్భముగా, గుర్తు చెసుకునే ప్రయత్నము చేద్దాం!

ప్రకాశంగారు 1872 ఆగస్టు 23 వ తేదీన సుబ్బమ్మ, వేంకట నరసింహంగార్ల సంతానముగా ఒంగోలు జిల్లాలోని (నేటి ప్రకాశం జిల్లాలోని) కనపర్తి గ్రామములో జన్మించిరి. అతని పూర్వీకులు గుంటూరులోని టంగుటూరు గ్రామములో కరణముగా (village officer) పని చేసేవారు. ప్రకాశంగారు పదకొండు సంవత్సరముల వయస్సులో తండ్రిగారు పరమపదించడము వలన కుటుంబ పోషణ, పిల్లల విద్యాభ్యాసముల బాధ్యత ప్రకాశంగారి అమ్మగారైన సుబ్బమ్మగారిపై పడింది. దీని కొఱకై ఆమె, సమాజములో ఆనాడు గౌరవప్రదమైన వృత్తిగా జనులు గుర్తించకపోయినా, ధైర్యముగా ఒక ఫలహారశాలను నడపసాగారు.

తరువాత ప్రకాశంగారిని వారి మేనమామగారు ఒంగోలు తీసుకువచ్చి గవర్నమెంట్ నార్మల్ స్కూలులో లోయర్ ఫోర్త్‌లో ప్రవేశపెట్టారు. అక్కడే ప్రకాశంగారు మిడిల్ స్కూల్ పరీక్షకు హాజరయి మొదటి తరగతిలో ఉత్తీర్ణులయ్యారు. అక్కడే ఆయనకు ఇమ్మానేని హనుమంతరావు నాయుడుగారి పరిచయము ఏర్పడినది. మిషన్ స్కూలులో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఆయన ప్రకాశంగారిని కన్న కుమారుని కంటే ఎక్కువగా ఆదరించారు. ఒకసారి స్కూలు పరీక్ష రుసుము మూడు రూపాయల కొఱకు ప్రకాశంగారు 25 మైళ్ళు నడచివారి పెద్ద అక్క భర్తగారి ఇంటికి వెళ్ళారు. చిన్నతనమునుండి తన చిన్నక్కగారింటికి, మేనమామల ఊరు, ఇంకా దగ్గరలోని గ్రామములకు నడచివెళ్ళడం ఆయనకి అలవాటే. ఇదే ఆయనను చివరివరకు బలిష్టంగా ఉంచిందని ఆయనే పలుమార్లు ప్రస్థావించడం జరిగింది. మంచి శరీర చాయ, దేహదార్ఢ్యము  కలిగి వీధి నాటకములలో స్త్రీ పాత్రలను, పురుషపాత్రలను ధరించేవాడు. క్రికెట్ ఆడుతుండేవాడు.

బాల్యం నుంచి న్యాయవాద వృత్తిపై ఆసక్తిని కలిగిన ప్రకాశంగారు, మధ్యలో చెడు సావాసములలో పడి, నాటకములలో మితిమీరి పాల్గొంటూ, మెట్రిక్యులేషన్ పరీక్షలో కృతకృత్యులు కాలేకపోయారు. తరువాత పట్టుదలతో ప్రైవేటుగా చదివి 1889లో మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. తరువాత 1891లో యెఫ్. ఏ. పరీక్షలో ఉత్తీర్ణులయ్యి, 1892లో ప్లీడరు పరీక్షకోసం సాధన ప్రారంభించారు. తరువాత 1894వ సంవత్సరములో రాజమహేంద్రవరంలో ప్రాక్టీసు పెట్టిన కొద్ది కాలానికే మంచి పేరు సంపాదించారు. 30 ఏళ్ళ ప్రాయంలోనే రాజమహేంద్రవరం మున్సిపల్ కౌన్సిలర్‌గా నెగ్గి మున్సిపల్ ఛైర్మన్‌గా ఎన్నుకోబడ్డారు.

రెండవ గ్రేడు ప్లీడరుగా ఆయనకు పెద్ద కోర్టులలో వాదించే అవకాశము ఉండేది కాదు. స్వామినాధన్ అనే ప్లీడరుగారి ప్రోత్సాహముతో ప్రకాశంగారు బారిష్టరు చదువును పూర్తి చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. 1904వ సంవత్సరములో ఇంగ్లండ్ చేరి, 1906వ

సంవత్సరము చివరికి బారిష్టరుగా భారతదేశము చేరుకున్నారు. తరువాత ఆయన కుటుంబ సమేతంగా చెన్నపట్టణం చేరి ప్రాక్టీసు మొదలుపెట్టి, కొద్ది కాలానికే బాగా పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. ఇంగ్లండ్ వెళ్ళినప్పుడు ఆయనకు దాదాభాయి నౌరోజీ, లాలాలజపతిరాయ్‌గారిని కలుసుకోవడము జరిగింది. తరువాత నెమ్మదిగా రాజకీయాలపైకి అతని దృష్టి మళ్ళింది. 1916లో డా. అనీబిసెంట్ స్థాపించిన హోంరూల్ ఉద్యమములో చేరారు. 1919 ఫిబ్రవరిలో గాంధీగారి పిలుపుకు స్పందిస్తూ సి. రాజగోపాలచారిగారితో సహా సత్యాగ్రహ ప్రతిజ్ఞ పూనినారు. డిశంబరులో అమృతసర్ నేషనల్ కాంగ్రెస్ సమావేశానికి హాజరయ్యారు. నాగపూర్ కాంగ్రెస్ సమావేశములో గాంధీగారి వలన ప్రేరేపితుడై ప్రాక్టీసు వదలివేశారు.

1921 అక్టోబరు 29న మద్రాసు నుండి స్వరాజ్య దినపత్రిక ఆంగ్లములో, తరువాత తెలుగు, తమిళములలో వెలువరించారు. అంత విజయవంతము కానప్పటికీ ఈ పత్రికను 14 సంవత్సరములు కొనసాగించారు. 1922 మార్చిలో ఆంధ్రా ప్రోవిన్సియల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. తరువాత 1946 వరకు చాలా సార్లు అధ్యక్షుడుగా ఏకగ్రీవముగా ఎన్నికై ఎక్కువ సంవత్సరాలు పదవిని అలంకరించిన రికార్డ్ సృష్టించారు. 1926 డిశంబరులో కేంద్ర శాసన సభ్యునిగా ప్రకాశంగారు గుంటూరు, కృష్ణ, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు ప్రతినిధిగా రాజ్యసభకు ఎన్నికైనారు.

1928 ఫిబ్రవరి 3న సైమన్ కమిషన్ వచ్చిన తరువాత మొదటిసారి నిరసన తెలియజేశారు. మద్రాసును సందర్శించినపుడు రెండుసార్లు నిరసన తెలియజేసారు. ఆసందర్భములో నిరసన ప్రదర్శన జరుగుతున్నప్పుడు బ్రిటిష్ అధికారి ఒక వ్యక్తిపై కాల్పులు జరపడం, అతను చనిపోవడము జరిగింది. ఆ చనిపోయిన వ్యక్తిని సమీపించడానికి అధికారులు నిరాకరించినపుడు ప్రకాశంగారు తెగువతో అతనిని సమీపించబోతే, అధికారి తుపాకిని ప్రకాశంగారి గుండెకు గురిపెట్టగా, ప్రకాశంగారు తన చొక్కా విప్పదీసి గుండె చూపించి ధైర్యం వుంటే కాల్చుమని సవాలు చేసారు. అప్పుడు 'ఆంధ్రకేసరి'కి జై అనే నినాదాలు మిన్నునంటాయి.

ప్రకాశంగారు 1940వ సంవత్సరములో విలేజ్ రిపబ్లిక్ అనే ఆంగ్ల వారపత్రికను ప్రారంభించారు. తరువాత ఈ పత్రిక తెలుగు, తమిళం, భాషలలో కూడా ప్రారంభించారు. 1942వ సంవత్సరములో 'క్విట్ ఇండియా' ఉద్యమములో పాల్గొన్నారు. ఆకారణముగా జైలుకు వెళ్ళడం జరిగింది. 1945 ఆగస్టులో మిగిలిన జాతీయ నాయకులతో పాటు విడుదల చేయ బడ్డారు. 1946వ సంవత్సరములో గాంధీగారికి ఇష్టములేకపోయినా లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా ఎన్నుకోబడ్డారు. అదే సంవత్సరము ఏప్రియల్ 30వ తేదీన మద్రాసు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 1946 ఆగష్టులో మద్రాసు విశ్వవిద్యాలయములోను, డిశంబరులో ఆంధ్రవిశ్వవిద్యాలయములోను పట్టాలను అందజేసే కార్యక్రమములో పట్టభద్రులనుద్దేశించి ప్రసంగించారు. 1947 మార్చి నెలలో మద్రాసు ప్రధాని పదవికి రాజీనామా చేసారు.

నవంబరు 1950లో ప్రకాశంగారు జె.బి. కృపలాని, రఫీ అహ్మద్ కిద్వాయ్, పి.సి. ఘోష్ లతో కలిసి కాంగ్రెస్ డెమొక్రెటిక్ పార్టీని రూపొందించారు. ఈ పార్టీ 1951 జనవరి నెలలో తిరుపతిలో సమావేశమయ్యింది. 1951 ఏప్రియల్ 14వ తేదీన ప్రజాపార్టీ ఏర్పడింది. 1952 జూన్ మాసములో ప్రజాపత్రిక పేరుతో వార పత్రిక ప్రారంభించబడి, 1953 లో ఆంధ్రరాష్ట్రమునకు సంబంధించిన ప్రకటన కొన్ని నెలలలో ఆపివేయబడింది 1953 మార్చి 25వ తేదీన ప్రధాని - ఆంధ్రరాష్ట్రము అక్టోబరు 1న ఏర్పడుతుందని ప్రకటించారు. అయితే మే నెలలో ప్రకాశంగారు అధ్యక్షులుగా కర్నూలు రాష్ట్ర రాజధానిగా నిర్ణయించారు. 1953వ సంవత్సరము అక్టోబరు 1వ తేదీన ప్రకాశంగారు మొదటి ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేసారు. అనంతరము ప్రకాశాంగారి పాలనలో 1954 ఫిబ్రవరి 13న కృష్ణ బ్యారేజ్, 1954 జులై 5న గుంటూరు హైకోర్ట్, 1954 సెప్టెంబరు 2న వేంకటేశ్వర విశ్వవిద్యాలయము ప్రారంభించబడ్డాయి. 1954 నవంబరు 6న ప్రకాశంగారి ప్రభుత్వం పడిపోయింది. 1956 నవంబరు 1వ తారీఖున ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగింది. 1957 మే 20న ప్రకాశంగారు హైదరాబాద్‌లో తనువు చాలించారు. ఆయన తన సర్వస్వం దేశ స్వాతంత్ర్యసమరంలో త్యాగం చేసిన మహావ్యక్తి. మరణించిన నాటికి ఒక రాగి పాత్ర అయినా మిగుల్చుకోలేదు. నిస్వార్థ సేవ చేయడం తప్ప, ఆయన ఎన్నడూ పదవులనాశించలేదు. పదవులే ఆయనను వెదుకుతూ వచ్చాయి.

ప్రముఖ న్యాయవాదిగా, పాత్రికేయునిగా, జాతీయవాదిగా, వ్యవహారవేత్తగా, స్వాతంత్ర సమరయోధునిగా ప్రకాశంగారి పాత్ర అనిర్వచనీయం. ప్రకాశం పంతులుగారి జన్మస్థలమైన ఒంగోలు జిల్లాను ఆయన గౌరవార్థం, ఆయన శత జయంతి సందర్భములో 1972వ సంవత్సరములో ప్రకాశం జిల్లాగా మార్చడం జరిగింది. ఇది ఆ జిల్లా మరియు ఆంధ్రరాష్ట్ర ప్రజానీకం చేసుకున్న అదృష్టము. ('సంఘమిత్ర' జులై 2007 సంచికలో ప్రచురమైన వ్యాసం)



# GROVE DENTAL CARE

We Speak TELUGU

Cosmetic & Family Dentistry

## DR. SABITHA B SUNDARESH MDS, DDS

## 652 GROVE AVE
## EDISON NJ 08820
## (732)-549-6082

*FILLINGS
*ROOT PLANING
*CROWNS & BRIDGES
*LAMINATES
*ROOT CANAL
*WHITE FILLINGS
*DENTURES
*WHITENING
* FLOURIDE TREATMENT
*EXTRACTIONS
*PARTIALS
*BONDING

We welcome you and your family to visit the state of the art office meet the doctor and the staff who <u>speak your language</u> and work with you to satisfy your dental needs and bring lasting smile

* Quality care
* Friendly & Family Atmosphere
* Emergencies seen the same day
* Seniors citizen discounts
* Most Insurances accepted
* Convenient Hours
* Saturday Appointments
* Late Evening Appointments

We are conveniently located in the heart of Edison, which is accessible by major parkway and near to metro park train station.




**Grove Dental Care**
**652 Grove Avenue**
**Edison NJ 08820**
**(732)-549-6082**

# క్రిస్‌మస్ పార్టీ

**- సరోజ**

ఆ రోజు రాత్రి 7:30 గంటలకు డాక్టర్ మిత్రా, డాక్టర్ పరినా వాళ్ళ బేస్ మెంటులో పెద్ద ఆర్భాటంగా పిల్లలకోసం పార్టీ ఎరేంజ్ చేసారు. ఆరున్నర అడుగుల ఎత్తునవున్న ఫైన్ క్రిస్ మస్ "ట్రీ", దానికి చిన్నవీ, పెద్దవీ అందమైన కలర్‌ఫుల్ బాల్స్ చక్కగా హేంగ్ చేసి, పైన క్రిస్ మస్ గార్లండ్ వేసి, ఆకులన్నింటికీ నీలిరంగు లైట్లు అమర్చారు.

గెస్టులందరూ ఒకరొకరే వచ్చి. . . . కార్లు పార్క్ చేసి "వావ్, వావ్, . గ్రేట్. . . .భలేవుందే . . లేండ్ స్కేపింగు అబ్బా. . . . లుకెట్ దిస్ డెకరేషన్, వాచ్ దిస్ రీత్, ఆ స్నోమేన్ చూడండి ఎంత బాగుందో" అని మాట్లాడుకుంటూ మిత్రాగారి ఇంట్లోకి అడుగు పెట్టారు.

"పిల్లలందర్నీ బేస్ మెంట్ లోకి వెళ్ళమనండి" చెప్పింది పరీనా. పిల్లలందరూ క్రిస్ మస్ కుక్కీలు తీసుకొని కిందకెళ్ళిపోయారు. పెద్దవాళ్ళందరూ లివింగ్‌రూమ్‌లో కొందరూ, ఫామిలీ రూమ్‌లో మరికొందరూ, ఫార్మల్ డైనింగ్ రూములోనూ, కిచెన్‌లో బ్రేక్ ఫాస్టు టేబిల్ దగ్గర కొందరు కూర్చొని, సాఫ్ట్ డ్రింక్స్, వైన్, చీజ్ అండ్ క్రాకర్స్, వెజ్జీ సమోసా, మినీ దోసెలూ, గారెలూ, జీడిపప్పు పకోడీలూ తింటూ కబుర్లు చెప్పుకుంటున్నారు.

పరీనా వెళ్ళి పిల్లలందరికీ చీజ్ పిజ్జా చిన్న చిన్న ముక్కలూ, కోక్ ప్లాస్టిక్ గ్లాసుల్లో ఇచ్చి మళ్ళీ పైకి వచ్చింది.

"పిల్లలకి ఫోమ్ కప్స్ లో ఇచ్చారా కోక్?" అడిగింది డాక్టర్ చిక్కుళ్ళ ప్రతిభా సుందరి.

"కొన్ని ప్లాస్టిక్‌వి, మరికొన్ని ఫోమ్ వి" చెప్పింది పరీనా.

"మా వెధవ ఫోమ్ కప్స్ తింటాడండీ!" అంటూనే మెరుపులాగా కిందకెళ్ళింది డాక్టర్ చిక్కుళ్ళ.

